**International Journal of Academic Research**
P-ISSN: 2348-7666: Impact Factor: 7.215
Homepage: https://www.ijar.org.in/
Volume-13, Issue-2(2), Apr-Jun-2026
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

# పల్లె మట్టి వాసనలలో అన్నవరం దేవేందర్ సాహిత్యం

**కాపర్తి స్వరాజ్యం**

పరిశోధక, విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, హన్మకొండ.

**వ్యాస సంగ్రహం:**

ఆధునిక సాహిత్యంలో దేవులపల్లి, దువ్వూరి మొదలైన వారు గ్రామ సౌందర్యాన్ని తమదైన కోణంలో చూపించారు. అన్నవరం దేవేందర్ ప్రపంచీకరణ ప్రభావంతో మారిన గ్రామాల పరిస్థితికి బాధ పడుతూనే, పాతకాలపు గ్రామ ప్రజల జీవన విధానం, వస్తువులు, ఇంటి నిర్మాణం, అమ్మలక్కల ముచ్చట్లు మొదలైనవి సాధారణ కోణంలో తెలియజేశారు. 'ఊరి దస్తూరి'లో ఏ ఒక్క అంశం వదిలకుండా గ్రామ సౌందర్యాన్ని చూపాడు. పాత తరానికి కొత్త తనానికి పల్లె బాట వేసిన కవి అని చెప్పవచ్చు. వీరి సాహిత్యంలో పల్లెమట్టి వాసనలు వెలికి తీసి, గ్రామ జీవన సౌందర్యాన్ని తెలిపి, ఒకనాటి పల్లెలు ఎలా ఉండేవో గుర్తు చేయడం నేటి యువతకు గ్రామీణ నేపథ్యాన్ని పరిచయం చేయడమే.

**కీలక పదాలు:**

శాదబాయి ,ఊరవిశ్క, శాంతాడు, బొక్కెన, పరాశ్కాలు, పెద్దర్వాజ,  తప్కు నిండా, నాలుగు బాటలు, తాటిబొత్త, ఊడలమర్రి, పీరిలగుండం, మొలకఅలుకుడు, గేగులు, బిలదులం, వరి కళ్ళం, ఒర్రెలు, తెల్లం దాకా, పొద్దుందాక ,పందుమ్మ గుడ్డలు, బుడిమెకాయె, వాయిలు కట్టె .

**ఉపోద్ఘాతం:**

అన్నవరం దేవేందర్ సాహిత్యమంటే తెలంగాణ పల్లె భాష, సంస్కృతి, జీవనం, ప్రాంతీయ ఆత్మీయత కలిసి ఉంటాయి. గ్రామాలు ఎలా ఉండేవి , ఆటలు,, పాటలు బొమ్మలు మొదలైనవి గుర్తు చేశాడు . గ్రామాల్లో బాయిలు, పిట్టలు, గుట్టలు, పండ్లు... ఒకటేమిటి వీరి సాహిత్యం చదివితే పాతకాలపు జీవితం కనిపిస్తుందనడం అతిశయోక్తి కాదు. నేడు గ్రామాలు పూర్తిగా మారిపోయాయి అసలైన గ్రామాలు ఎలా ఉండేవి, చెరువు కట్ట అందాలు, ఊరవిశ్క, బతుకమ్మ పాట, మెక్కజొన్న చేను కనిపించాలంటే అన్నవరం సాహిత్యం చదవాల్సిందే .ఈనాటి వారికి తెలియని గ్రామ సంస్కృతి, ప్రకృతి, జీవనం  అన్నవరం సాహిత్యం చదివితే తెలిసిపోతుంది .

**అన్నవరం కవిత్వంలో పల్లె మట్టి వాసనలు:**

ఈనాటి కవుల్లో పల్లె వాసనను ఒడిసి పట్టిన కవి అన్నవరం.గ్రామాల్లో ఒకప్పుడు నాలుగు మూల దగ్గర నిలబడి దేవుని ప్రసాదం పంచి పెట్టేవారు. శుక్రవారం కొబ్బరికాయ కొట్టి, కొబ్బరి ముక్కలు పంచిపెట్టడానికి నిలబడిన వ్యక్తి

తప్కునిండా కొడవలితో తీసిన కొబ్బరి

ఏంచిన పెసరపప్పు, బెల్లం
తలెగండ్ల నిలిచి 'పలారముల్లో'అంటే ...
కండ్ల కద్దుకుంట తినుకుంట పోదురు -(పలారముల్లో,290)(1).

పళ్లెం నిండా కొబ్బరి ముక్కలు... కలిపి నాలుగు బజార్లు దగ్గర నిలబడి పిలవగానే అటు నుండి పోయే వాళ్ళు వచ్చి దండం పెట్టుకొని తినేవారు.గొర్లకాసే వాళ్లు కైకలికి పోయేటోళ్లు తీసుకునేవారు.

పల్లెలంటే గుర్తుకు వచ్చేది పాతకాలపు ఇండ్లు, ఇంటి చుట్టూ చెట్లు, ప్రతి ఇంటికి శాదబాయి ఉండేది. కూరగాయల కోసం మార్కెట్కు వెళ్లాల్సిన అవసరమే లేదు.

పెద్దర్వాజ ముందల పరుచుకున్న పందిరి
గుంజల మీంచి పచ్చగ పారిన అన్వెతీగ
చిన్న పిందె రోజింత రోజంతా పెరిగిన ఆన్వె కాయ
అమ్మ తెంపుకపోయి పొయ్యి మీద గోలిస్తాంటే
ఇల్లంతా కమ్మ కమ్మని వాసన, నోరులల్ల ఊరిల్లు -(అరుగు, 666)(2).

ఇంట్లో పెంచిన పల్లె మట్టిలో కాసిన సోరతీగకు కాసిన అనిగెకాయ రుచి, పల్ల అందం మర్చిపోలేమంటాడు. ఒకప్పుడు ఎండాకాలంలో సాయంత్రం వాకిట్లో నీళ్లు చల్లేవారు. రోజు పొద్దున పెండతో అల్లుకుచల్లి, ముగ్గు లు పెట్టేవారు. వాకిట్లో కూర్చుంటే హాయి కలిగేది మనసుకు. వీటన్నింటి అన్నవరం సాహిత్యంలో చూడవచ్చు.

ఊరంటే పంట పొలాలు, పోచమ్మ, మైసమ్మ గుడి, కలుపుగోలుతనం, చెరువులు, గుట్టలు, పిట్టలు, ముచ్చట్లు ... ఎన్నో అందాలతో నిండి ఉంటుంది గ్రామ సౌందర్యం గురించి ...

ఊరంటే మమకారపు మనుషుల కూడలి
ఊరంటే నాగలి దున్నిన పొలం
ఊరంటే చెట్లు గుట్టలు, చెరువులు, పిట్టలు...
నాలుగు బాటల కాడ నలుగురి ముచ్చట్ల సారం..(తల్లి పేరు, 707)(3).

ఊర్లో అడుగుపెట్టగానే నాగలి స్వాగతం చెప్తుంది, పైరు గాలి హాయి కలిగిస్తుంది. పెద్ద మర్రి చెట్లు నీడనిస్తే ,పొలాలకి మనుషులకి దాహాన్ని తీర్చడానికి చెరువు, కాలువలు నీరునిస్తాయి

కవికి గ్రామం పై మమకారం ఎక్కువ, పాతకాలపు ఊరు గుర్తు చేసుకుంటూ

పల్లె పొలిమేరలో వీచిన గాలి ...
తాటిబొత్తుల పానాదుల పొద్దాలు ...
పోషమ్మ కాడి యాప చెట్టు
నన్ను తలనిమిరి రమ్మంటున్నాయి (సోయి, 74).(5).

This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

పొలిమేరలో పొలం గాలి తాకగానే మనసు పాత జ్ఞాపకాలను అల్లుకుంటుంది. ముందుకెళ్ళగానే తాటి చెట్లు, తూర్పు గుట్టలు, పోషమ్మ గుడి దగ్గర యాప చెట్టు... మర్చిపోలేనివి అంటాడు కవి.

దేవులపల్లి కృష్ణశాస్త్రి వలె అన్నవరం దేవేందర్ గ్రామ విషయాలను గుర్తు చేశాడు.

అ ఆ లు నేర్పిన పాపయ్య పంతులు
ఈత నేర్పిన ఇంటి పక్క చెరువు...
నాలుగు బాటల కాడ పీరీల గుండం..
నల్ల రేగళ్లలో మొలచిన ఎర్ర జొన్న చేన్లు (నోయి, 74)(6).

పీరీల గుండం గురించి నేటి వారికి తెలియదు. ఇలా గ్రామంలోని జొన్న చేను, పీరీల గుండాన్ని, పెద్ద మర్రిచెట్టు ఊడలు మొదలైన అనేక విషయాలను వర్ణించాడు.

వరి నాటుకు ముందు మొలక అలుకుడు పండుగ వంటిది.. దీని గురించి అన్నవరం దేవేందర్ పూసగుచ్చినట్టు తెలియజేశారు"మొలుక అలుకు అంటే ఇత్తనాలు నారు మడిల సల్లుడు అన్నట్టు... నాలుగైదు రోజులకు వడ్ల గింజల కెళ్ళి చిన్న మొలక ఎల్లుతది"(మొలక అలుకుడు,79).(7). మొలక అలకడమంటే నారును పొలంలో నాటడం. ఎక్కువ నారుకు బాయి బొజరు గడ్డమీద గడ్డి వేసి, చుట్టూ వరిగడ్డి కట్టలు గుండ్రంగా వేసి, విత్తనపు వడ్లను పోసి, గాలి పోకుండా గడ్డి కప్పి రాళ్లను పెట్టి, నాలుగైదు రోజులు నీళ్లను పోస్తే మొలకలు వస్తాయి. నారు మడి విప్పుతుంటే వేడి పొగ వస్తుంది. గ్రామీణ వ్యవసాయాన్ని చెప్పిన తీరు రైతు విలువ తెలుస్తుంది. నేడు ముంజలు, రేగుపండ్లు... కావాలంటే మార్కెట్లో కొంటున్నాం. గ్రామాల్లో కాలాను గుణమైన పండ్ల గురుంచి "రేగి పండ్లు, బల్సుకు పండ్లు, జామ పండ్లు,తాటి పండ్లు,పరికి పండ్లు శిల్పక్కాయలు, శింతకాయలు, గేగులు ఇట్లా రకరకాలు తినేది"(మొలకలుకుడు, 79)(8). రకరకాల పండ్లను అందరూ ఇష్టంగా తినేవారు. దేవేందర్ గ్రామాల్లోని శాదబాయిలు, బాయి పై వాలే పిట్టలు, నీళ్లు తోడే విధానం మొదలైన విషయాలు తెలిపాడు "శాదబాయి మీద వాలిన ఊర విశ్క... ఒక పాత యాది. సాధారణంగా ఇంటింటికో మంచినీళ్ళ బాయి ఉంటది. బిల్లదూలం, బిల్ల, శి మ్ముల ఉంటయి" (బాయిగిరిక మీద ఊరవిశ్క,78)(9). గ్రామాలలో ఇంటింటికో బాయుంటది, శాంతాడు బొక్కనితో నీళ్లు చేది ఇంటెనుక పెరట్లోకి తీసుకెళ్లి వాడుకుంటారు. బిలదులంపై పిట్టలు కిచకిచమని అరుస్తుంటే పిల్లలు ఎగిరి గంతులు వేసేవారు.పరాశ్క మంటే నవ్వులు తెప్పించేలా మాట్లాడడం. వరుసైనోళ్ళు బావా బామ్మర్దులు... "ఓ పిలగా... ఏం టక్క పడుతున్నవి పని ఎక్కువయింద, అంటూ వదిన వారి సామే అంటే ఈ మరిది మరోటి అంటాడు. ఇట్లా తాపకోసారి పరాశ్కకం మాటలు మాట్లాడుకుంటరు... ఒగలకొగలు చెక్కలుగుల చేసికున్నట్టు మాట్లాడు తాంటే వక్కడ వక్కడా నవ్వు వస్తది"(వరుసైన వాల్లతో పరాశ్కాలే... పరాశ్కాలు,95)(10). కల్లు తాగే వద్ద.. మొదలైన చోట్ల మాట్లాడుకుంటూ నవ్వుకుంటూ ఉంటారు. షలాన విషయమనేది ఉండదు, ఏదో ముచ్చట్ల ఇవి కూడ వస్తాయి.

చెరువు నిండాలంటే వర్షం పడాలి. అలా పడుతున్న వర్షాన్ని దాని జోరును...

ఇసిరి ఇసిరి కొట్టిన వాన ...

**International Journal of Academic Research**
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]
P-ISSN: 2348-7666: Impact Factor: 7.215
Homepage: https://www.ijar.org.in/
Volume-13, Issue-2(2), Apr-Jun-2026

వానల జోరుకు ఒర్రెలు ఒర్సుకు పోయిన్నై
వాగులు  ఒర్రెలు కల్సి చెరువుల్లు నిండిన్నై..
నదులై నాదాలై నాట్యాలై చేసిన్నై     (చెరువునవ్వు, 682)(11).

రాత్రి, పగలు జోరుగా పడిన వర్షానికి చెరువులు, కుంటలు, వాగులు నిండి పొర్లుతున్నాయి.పెద్ద ప్రవాహంగా మారిన వాన వల్ల ఒర్రెలు కొట్టుకుపోయి చెరువుల కలిసి, నదిగా మారుతుంది.

మరోచోట  వానాకాలం వాసనకు
ఊరవిశ్కల కిసకిస దనులు
మడికట్ల పొన్న తెల్ల తెల్లని కొంగల గుంపు   (చెరువు, 684)(12).

ఊరవిశ్కలు గోడలమీద, బాయిగిరికల మీద వాలి కిచకిచమసేవి. చెరువు నిండి వాగులు, వంకలు, పొర్లి మడికట్లకు నీళ్లు వచ్చి తెల్ల కొంగలు గుంపులుగా అందంగా కనిపిస్తాయి.

తెలంగాణ పల్లె సంస్కృతిలో బతుకమ్మ పండుగ ప్రత్యేకం. గ్రామస్తులంతా బతుకమ్మ పేర్చి

ఆటసిలుకలార  పాట సిలుకలార
పందుమ్మ గుడ్డలు మమ్మసరి మేడలు
రాను మూడడుగులు పోను మూడడుగులు (వస్త్రగాలం, 44)(13).

తెలంగాణ పల్లె ఉయ్యాల పాటలు వారి జీవనంలో అంతర్భాగాలు.

ఒకప్పుడు గ్రామంలో రకరకాల  ఎడ్లబండి లుండేవి. వీటిని ఆటవస్తువులుగా కుమ్మరి మట్టి బొమ్మలు, తాటికాయల బండి... భిన్నమైనవి చేసేవారు.

సొప్ప బెండ్లతో చేసికున్న సవారి కచ్రం
కుమ్మరి మన్నుతో చేసుకొన్న గంగెడ్ల బొమ్మలు
బుడిమకాయలకు చీపురు పుల్లల కాల్ల ఎడ్లు
వాయిలి కట్టెలకు తాటిగిరెలు కట్టి ఊరంతా తిరుగుడు (వస్త్రగాలం, 50)(14).

సొప్ప బెండ్లకు పేప, చీపురు పుల్లలు గుచ్చి బండిలా చేయడం, కుమ్మరి మట్టితో రకరకాల బొమ్మలు చేయడం మొదలైనవి. పాతకాలపు ఆటలు కలలు వస్తువులు తెలుస్తాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గుడిస గ్రామం , అక్కడ వచ్చే సూర్యుని రాకను గురించి "ఒక్కసారిగా లేత బంగారు ఎరుపు వర్ణంలో సూర్యుడు పైకి లేస్తాడు. మేఘాలలో దాక్కొని కొంచెం కొంచెం పైకి నవ్వుతూ కనిపిస్తారు" (పర్వత శ్రేణుల్లో... సూర్యోదయం చూడాల్సిందే !,285) . (15). గుడిసెలో ఉదయించిన సూర్యుడు, మేఘాల కదలికను కొత్త ప్రపంచంలోకి వెళ్లినట్లుటుందంటాడు.

**ముగింపు.** ఒకనాటి గ్రామ సౌందర్యం మచ్చుకైనా కనిపించడం లేదు. పాతకాలం నాటి పల్లెలు జీవనం సంస్కృతిని కవులు, రచయితలు తమదైన రీతిలో చెప్పారు. అన్నవరం సాహిత్యం గ్రామ జీవనం చుట్టే తిరుగుతుంది, గ్రామంలో

అణువణువును తన సాహిత్యం ద్వారా పరిచయం చేశాడు. మరిచిపోయిన స్మృతులను గుర్తు చేసుకోవచ్చు అన్నవరం సాహిత్యం చదివితే. గ్రామ సౌందర్యం తెలుసుకోవాలంటే వీరి సాహిత్యం తరగని గని వంటిది. ఇలాంటి సాహిత్యం ముందు తరాలకు చాలా అవసరం మారిపోయిన, మరిచిపోయిన మన పాత తరాన్ని చూసినట్లు ఉంటుంది.అందుకే అన్నవరం సాహిత్యం పాతతరం ప్రపంచానికి తీసుకుపెళ్లే ఒక టైం మిషన్ వంటిది.

**పాద సూచికలు :**

1. అన్నవరం దేవేందర్ కవిత్వ సంపుటి:1. 1,5,6.
2. అన్నవరం దేవేందర్ కవిత్వ సంపుటి 2. 2 ,3, 4, 11,12.
1. 3. ఊరి దస్తూరి. 7,8,9,10 4. వస్త్రగాలం. 13,14 5. నా అంతరంగం. 15

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. అన్నవరం దేవేందర్ కవిత్వం సంపుటి1, అన్నవరం దేవేందర్, సాహితీ సోపతి, బ్రహ్మాం భావన గ్రాఫిక్స్, కరీంనగర్, 2002.
2. అన్నవరం దేవేందర్ కవిత్వ సంపుటి 2, అన్నవరం దేవేందర్, సాహితీ సోపతి, బ్రహ్మాం భావన గ్రాఫిక్స్, కరీంనగర్, 2022.
3. ఊరి దస్తూరి, అన్నవరం దేవేందర్, సాహితీ సోపతి, బ్రహ్మాం భావన గ్రాఫిక్స్, కరీంనగర్, 2020.
4. వస్త్రగాలం, నగునూరి శేఖర్, సాహితి సోపతి, ఉషశ్రీ గ్రాఫిక్స్, కరీంనగర్, 2013.
5. అంతరంగం, అన్నవరం దేవేందర్,దిశా దినపత్రిక కాలమ్, సాహితీ సోపతి, కరీంనగర్, 2024.
6. తెలుగు సాహితీ కిన్నెర, తెలుగు అకాడమీ, ఆచార్య ఎన్. గోపి,M/S కర్షక ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2017.